# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL TELUGU

# 3rd SEMESTER

# Paper 7

# PRACHINA KAVAYAM

# ప్రాచీన కావ్యం- పాఠ్యప్రణాళిక

1. గిరిక బాల్యంలే నేర్చిన విద్యాబుద్ధులు తెలపండి.

(లేదా)

గిరిక బాల్యం ఎలా గడిచిందో తెలియజేయండి.

(లేదా)

గిరిక బాల్యంలో నేర్చిన ఆటలను వర్ణించండి.

జ) గిరిక శుక్తిమతి కోలాహలుల కూతురు. మునివత్నులు "పార్వతిలాగా కీర్తిమంతురాలవుతుంది" అంటూ ఆమెకు గిరిక అని పేరు పెట్టారు.

గిరిక చెలికత్తెలతో 'దాచిన రత్నాన్ని వెదకడం' (గూఢరత్న సికతాన్వేషణము) అనే ఆట ఆడింది. దాచిన రత్నం గిరికకు దొరకలేదు. కాని చెయ్యిచాపి ఇసుక తిన్నెలో వెతికితే ఆమెకు రత్నాలు దొరికాయి. అది చూసి చెలికత్తెలు "నీతల్లి తనవద్ద రత్నరాశులు ఉండడం వల్ల నిన్ను గెలిపించింది" అని అన్నారు. గిరిక కల్పవృక్షపు పుప్పొడిచే బొమ్మరిల్లు కట్టింది. ఆ సమయంలో చెలికత్తెలకు భోజనాలు వడ్డిస్తున్నట్లు నటిస్తూ కల్పవృక్షపు ఆకులను విస్తరాకులుగా వేసింది. కేసరాలను భక్ష్యాలు అని వడ్డించింది. మకరందాన్ని తేనె అని, పూలను అన్నమని వడ్డన చేసింది. చెలికత్తెలు అవన్నీ నిజమయినవిగా మారితే బాగుందును అనుకున్నారు. అనుకున్నదే తడవుగా కేసరాలు భక్ష్యాలయ్యాయి. మకరందం నెయ్యి అయింది. పూలు అన్నంగా మారాయి

శంఖం వంటి మెడ ఉన్న గిరిక మెడలో శుక్తిమతి శంఖాలతో చేసిన హారాన్ని వేసింది. కోలాహలుడు ఆ హారాన్ని తొలగించి రత్నహారాన్ని అలంకరించాడు.అంత బరువు గిరిక మోయలేదని భావించిన శుక్తిమతి ఎర్ర కలువలను సొమ్ములుగా గిరికకు అలంకరణ చేసింది. శుక్తిమతి గిరికకు విద్య నేర్పడానికి విద్వాంసులను పిలిపించింది. వారి చేత విద్యా రహస్యాలన్నింటిని నేర్పించింది. తనకు విద్యలు నేర్పిన విద్వాంసులకు గిరిక సంపదలు

ఇచ్చింది. కోలాహలుడు రత్నరాశులను ఇచ్చి కిన్నరులను పిలిపించాడు. వారినందరిని తన శిఖరంపైన ఉంచి, ఆమెకు కిన్నర మీటడం, వీణవాయించడం, గీత ప్రబంధాలు పాడడం నేర్పించాడు. నేర్చుకున్నవన్నీ ఇతరులకు బోధించేటట్లు నేర్పరిని చేయించాడు

..............................

## 2. వసుచరిత్ర

2 'వసుచరిత్ర' పాఠ్యాంశ మాధారంగా కపటముని వృత్తాంతము నెన్నునది.

( లేదా)

వసుచరిత్ర' పాఠ్యాంశంలో కపటముని చాతుర్యాన్ని ప్రశంసించండి

జ) వసుచరిత్ర పాఠ్యాంశంలో కపటముని తన చాతుర్యంతో గిరికా వసురాజుగా పరస్పర దర్శనానికి మూలకారకుడయ్యాడు. కపటముని నిజానికి వసురాజుకు ప్రియస్నేహితుడా గిరికా వృత్తాంతం తెలుసుకోవడానికి, గిరికను వసురాజుతో కలపడానికి మునిగా నటించాడా కపటముని కోరిక మేరకు మంజువాణి గిరిక జన్మ వృత్తాంతాన్ని, పెరిగి నక కళాప్రవీణ అయిన విషయాన్ని వివరించినది. ఆ మాటలు విని గిరిక ఉత్తమకుల సంజ అని ముని గ్రహించాడు. అతనితో పాటు తీగలచాటుగా పొంచి వీరి మాటలు వింట వసురాజు కూడా సంతోషించాడు.

కపటముని కాసేపు ధ్యానంలో ఉన్నట్టు నటించాడు. తరువాత మంజువా "మేము దివ్యదృష్టితో గిరిక భవిష్యత్తును దర్శించాము. వసురాజు ఈమెను వివాహమాడ బ్రహ్మ ఈమెలో స్త్రీలలో రత్నంలాగా పుట్టించాడు. వసురాజును రాజులలో బంగా జన్మింపజేశాడు. వీళ్ళిద్దరినీ కలపకపోతే బ్రహ్మ గొప్పతనం ఏముంటుంది. గిరికా వసు కలిస్తే పూవు, తావి కలిసినట్లు ఉంటుంది. త్వరలోనే దాన్ని కళ్ళారా చూసే భాగ్యం కలుగుతుంది" అన్నాడు.

మంజువాణి "వసురాజు ఎప్పుడు వచ్చి గిరికను ఆదరిస్తాడో!" అంటూ స వ్యక్తం చేసింది. వెంటనే కపటముని "మంజువాణీ! గిరికాదేవిని వసురాజు వివాహమాడుతాడు. ఈ మాటలు నీవు నమ్మకపోతే, నా మంత్ర ప్రభావంతో వస ఇప్పుడే తెప్పిస్తాను" అని దిక్కులు చూశాడు. ఏవో విన్నట్లు నటించాడు. 'మజ్ఞా' కపటముని సూచనలు గ్రహించిన వసురాజు అదే సమయమనుకుంటూ తీగల చాటు నుండి బయటకు గిరిక ముందు నిలిచాడు.

గిరికా వసురాజు కలుసుకోవడంలో కపటముని ప్రముఖ పాత్ర పోషించాడు.

1. పాఠ్యాంశం ఆధారంగా మంజువాణిని గురించి తెలపండి

( లేదా)

గిరికా వసురాజుల కలయికలో మంజువాణి పాత్రను వివరించండి.

జ). కపటముని కోరికపై మంజువాణి గిరిక జన్మ వృత్తాంతాన్ని తెలియజేసింది. రిక ఉత్తమ కులానికి చెందిందని తెలుసుకొని వసురాజు, కపటముని వేషంలో ఉన్న అతని స్నేహితుడు సంతోషించారు. గిరిక తన భార్య అవుతుందని వసురాజు అనుకున్నాడు

కపటముని కాసేపు ధ్యానం చేసినట్లు నటించాడు. తరువాత "మేము దివ్యదృష్టితో దర్శించాము. వసురాజు గిరికను వివాహమాడుతాడు. ఆ వివాహాన్ని చూసే అదృష్టం త్వరలోనే మీకు కలుగుతుంది" అని చెప్పాడు. అప్పుడు మంజువాణి "వసురాజు కోలాహల పర్వతానికి ఎప్పుడు వస్తాడు ? వచ్చి ఈ కోనలో ఎప్పుడు అడుగు పెడతాడు ? అడుగుపెట్టి గిరికను ఎప్పుడు చూస్తాడు ? చూసి ఆమెను ఎప్పుడు ఆదరిస్తాడు ? మా కోరిక ఎప్పుడు తీరుతుంది?" అని సందేహాన్ని వ్యక్తం చేసింది. మళ్ళీ ముని బాధపడతాడని భావిస్తూ "గిరిక వసురాజుల వివాహం ఎప్పుడవుతుందో ? అని ప్రేమతో అన్నాను గాని మీమీద నమ్మకం లేక కాదు. మీ మాట గిరికాదేవికి కొంగు బంగారం సుమా!" అన్నది. ఈ మాటలు ఆమె సమయజ్ఞతకు నిదర్శనం.

మంజువాణి మాటలకు కపటముని "నామాటలు మీరు నమ్మకపోతే నా మంత్ర మహిమచే వసురాజును ఇప్పుడే తెప్పిస్తాను" అన్నాడు. కాసేపు దొంగజపం చేసి 'మజ్ఞా' అన్నాడు. వెంటనే వసురాజు వచ్చి గిరిక ముందు నిలిచాడు.

మంజువాణి మాటల వలననే వసురాజు వారి ముందుకు వచ్చేటట్లు కపటముని వ్యూహరచన చేశాడు. గిరికా వసురాజులు పరస్పరం అవలోకించుకోవడంలో, పరస్పరం ఆకర్షించుకోవడంలో మంజువాణి పాత్ర అతి ముఖ్యమయింది.

............................

గిరికకు చెలికత్తెలు చేసిన శిశిరోపచారములు

జ). చెలికత్తెలు గిరికతో కలిసి మన్మథుని పూజించిరి. గిరికపై దయచూప వలసినదిగా ప్రార్థించిరి. ఆ సమయంలో హఠాత్తుగా మలయ మారుతం వీయడం, పువ్వులు రాలడం, పక్షులు కోలాహలము చేయుట జరిగెను. అప్పుడు మన్మథుడు తన ఎదుట నిల్చి గద్దించినట్లుగా గిరికకు తోచెను. ఆ కారణంచేత ఆమె మిగుల భయపడి గడగడ వణుకుచు మూర్ఛిల్లెను. గిరికను ఆ స్థితిలో చూచిన చెలికత్తెలు కన్నీళ్ళు కారుస్తూ ఆమెకు ఈ క్రింది విధంగా శైత్యోపచారాలు చేయసాగిరి.

గిరిక నేత్ర పద్మములపై మంచివంటి చల్లటినీటిని చల్లలేము. శిరము నుండి చెమట బిందువులు రాలి వక్ష స్థలముపై పడుటచేత కర్పూరపు పూత పూయలేము. ప్రాణములు ఊగిసలాడుచున్నది కావున విసన కర్రతో వీయలేము. ఆమె హృదయము మన్మథాగ్నిచేత దహించుకు పోతున్నందున చందనపు నీటిని చల్లలేము. ఇప్పుడు ఏమి చేయుదము? ఏ ఔషధము పనిచేయునో తెలియకున్నది. ఎలాగున పరిస్థితి చక్కబడునో అని ఏ స్త్రీని అడుగ వలయును? అని పరిపరి విధాలుగా మథనపడసాగిరి.

మూర్ఛిల్లిన గిరిక పాములకు చిగురులను, చేతులకు ఎఱ్ఱతామరలు, వక్షస్థలముపై పూలగుత్తులు, తలవెంట్రుకలకు కురువేరు, భుజములకు తామర తూడులను, చెక్కులకు కర్పూరము, నేత్రములకు కలువరేకులు అంటూ ఎన్నో శైత్యోపచారములను చెలికత్తెలు గిరికకు చేసిరి.

చెలికత్తెల సంభాషణలో తన హృదయేశ్వరుడైన వసురాజు పేరు వినపడగానే చైతన్యమును పొంది గిరిక కలువల వంటి కన్నులు తెరచెను

..........................

## 2. సరోవరంలో స్త్రీల జలక్రీడలు

జ) విరహ వేదనతో బాధపడుతున్న గిరిక యొక్క మనస్సును మరలించుట కొరకు చెలికత్తెలు ఆమెను వన విహారమునకు తీసుకొని వెళ్ళిరి. వన సౌందర్యాన్ని తిలకిస్తూ వెళు తున్న దారిలో ఒక అందమైన సరోవరము కనబడగానే వారికి జలక్రీడలపై ఆసక్తి కలిగినది.

ఈ కొలనులో స్నానము చేసి మన్మథుని పూజించిన కోరికలు సిద్ధించునని సిద్ధించునని చెప్పుకుంటూ ఆభరణములు తీసి, సన్నని వస్త్రములు ధరించి, గంధ ద్రవ్యాలు చేతపట్టి జలక్రీడలకు సిద్ధమైరి. వక్షస్థల భాగములు నీటిపైకి కనిపించునట్లుగా మునిగి వలయాకారంలో ఆ స్త్రీలు తిరగసాగిరి. వారి వక్షస్థల, జఘున భాగముల తాకిడికి సరోవరము తట్టుకోలేక పోయెను. వారిలో ఒక స్త్రీ చిగురుటాకులతో రూపొందించిన చిమ్మన గొట్టమందు మకరందాన్ని నింపి మరొక స్త్రీపై చల్లుటకు ప్రయత్నించగా ఆమె ఇంటనే తన ముఖాన్ని ప్రక్కకు తిప్పుకుని, సొగసైన తన వెంట్రుకలతో కప్పుకొన్నది. ఆ పిదప పలువురు స్త్రీలు కలసి ఒక చెలువ ముఖమును నీటిలో ముంచసాగిరి. మరొక ప్రౌఢ స్త్రీ బంగారుచిమ్మన గ్రోవిని బట్టి వేగంగా నేళ్ళు చిమ్ముచుండగా ఒక ముగ్ధ చంద్రకాంతమణి శృంగముతో తిరిగి ఆమె పైకే నీటిని చిమ్మ మొదలుపెట్టెను. ఒక స్త్రీ మరొక స్త్రీపైన నీటిని చల్లుచూ ఓల ఓల అని చెప్పగా ఆ స్త్రీయు ఎగతాళి పూర్వకంగా ఓలోల అని బదులు పలుకుచూ గబాలున నీటిలో మునిగి తామరతూండ్లను త్రుంచి చేతపట్టుకుని పైకి లేచెను.

జలకమాడుతున్న ఆ స్త్రీలు లక్ష్మి, సరస్వతి, పార్వతి, రతీదేవి మున్నగు దేవతల వలె ఒప్పిరి. పుణ్యవతులైన ఆ స్త్రీలు స్నానము చేయుచుండగా వారి దేహములపై నున గంధము, కాటుక, పసుపు నీటిలో కలిసి గంగా, యమున, సరస్వతీ రూపములతో ఆ సరోవరము ఒప్పెను. ఈ రీతిగా స్నానము చరించిన ఆ స్త్రీల కొప్పులు వానాకాలప మేఘాలవలె కురుస్తుండెను. తడి వస్త్రములు తీగలవంటి దేహమును విడిచి

...........................

3. గిరిక బాల్యమును వివరించండి.

(లేదా)

రామరాజ భూషణుడు వర్ణించిన గిరిక బాల్యమును తెలపండి.

జ. రామరాజ భూషణ కవిచే రచించబడిన వస్తుచరిత్రలోని గిరిక బాల్యము. పూర్వము వసురాజు అనే రాజు పరిపాలనా కాలంలో బ్రహ్మ కొలువునకు శుక్తిమతి – అనే నది బ్రహ్మ దర్శనార్థం సత్యలోకమునకు వచ్చింది. అప్పుడు పర్వతశ్రేష్టుడైన హిమవంతుని కుమారుడు కోలాహలుడు అనే పర్వత కుమారుడు కూడా అక్కడికి వచ్చి, సభలో యున్నాడు. అడు మందసస్మిత వదనయై, మృదు మధురంగా అడుగిడిన శుక్తిమతిని చూసిన వెంటనే ఆమె పట్ల అనురక్తుడైనాడు. కాని ఆమె ఇదేమియును గమనించక తన పని తాను చేసుకుని వెళ్ళుటకు యత్నించినది. అనురాగోన్ముఖుడైన పర్వత పుత్రుడు ఆమెను వదలక వెంటాడి రమించినాడు. ఒక పర్వతము నదిలో పడినప్పుడు నదిలోని కెరటాలు ఎలా పైకి లేస్తాయో అలా శుక్తిమతది చివురుటాకు వలె ఒణికిపోయినది. ఆ ప్రభావంవల్ల ఆమెలోని నీరు పొంగి వసురాజు పరిపాలిస్తున్న నగరంలోని వాడలను ముంచివేసింది. ప్రజల బాధలను కాపాడడం రాజుకర్తవ్యం కనుక వసురాజు వచ్చి, శుక్తిమతికి కలిగిన బాధను గమనించి తన కాలిగోటితో కోలాహల పర్వతమును పైకి ఎగజిమ్మెను. శుక్తిమతి బాధ నుండి తేజరిల్లినది. భయపడిన కోలాహలుడు వసురాజుకు క్రీడా పర్వతముగా మారినాడు.

శుక్తిమతి నదికి కోలాహల పర్వత సంయోగంచేత గర్భమేర్పడినది. గర్భధారణచేత ఆమె నదిలో నీరు ఇంకిపోయినది. తరువాత ఒక పుణ్యలగ్నంలో బ్రాహ్మణస్త్రీలు, (హంసలు) ఆమెను రక్షించుచుండగా ప్రసవమయినది. ఎర్ర కలువల సమూహమనే పొదరింటిలో ఆమె ఒక కుమారునికి, ఒక కుమార్తెకు జన్మనిచ్చినది. ఆమె కుమారుడు చంద్రునివలె తేజోవంతుడై తేజరిల్లాడు. శుక్తిమతి కుమార్తె చంద్రజ్యోత్స్నలను బోలు కాంతులతో విలసిల్లినది.

హిమవంతుని కుమారుడైన కోలాహలునికి నదీమ తల్లియైన శుక్తిమతికి జన్మించిన ఆమె అపురూపంగా కన్పడినది. ఆమె చూచి ఆమె తండ్రి కోలాహలుడు, తాను ఇంతక్రితం వసురాజు చేతిలో పడిన పరాభవ బాధను సైతం మర్చిపోయాడు. శుక్తిమతి తనను కాపాడినందుకు వసురాజుకు కృతజ్ఞతా సూచకంగా తన కుమారునకు 'వసుపదుడనే పేరును నామకరణం చేసింది. కోలాహల పుత్రికయైన ఆ కుమార్తెకు "గిరిక" అని నామకరణం జరిగింది

శుక్తిమతీ నది తన కూతురును తెల్లతామర రేకుల పొత్తుల్లో ఉంచి, తెల్ల తామరల తేనెను ఉగ్గుగా పెట్టి, తరంగాల్లో చలించే పూల ఉయ్యాలలలో ఊపుచూ జోలలు పాడసాగింది.

తదనంతర రోజుల్లో హంసనడకల వంటి నడకలతో, చిలుక పలుకులు పలుకుతూ, తుమ్మెదల ఘీంకారం వంటి గానంతో, నెమలి వంటి నాట్యంతో విలససిల్లుతూ ఆ బాలిక తన తండ్రియైన కోలాహలున్ని అలరించింది. ఆమె చెలులతో ఆటలాడు వేళ చెలులు దాచిన వజ్రాలను వెదికే ప్రయత్నంలో తల్లి నదిలో నుండి వజ్రాలను తీససి గెలిచేది. చెలికత్తెలు "నీవు ఆటలో నైపుణ్యం చూపించలేదు. శుక్తిమతి నదిలో వజ్ర సంపద అపారం కనుక ఎక్కడ చేయి పెట్టినా వజ్రం లభిస్తుంది. అదృష్టవంతురాలవు" అంటూ ఆమెని ఆటపట్టించేవారు.

గిరిక శుక్తిమతీ నదీ సమీపంలో చెలికత్తెలతో కలిసి గుజ్జన గూళ్ళు వండుట అనే ఆట ఆడింది. కోలాహల పర్వత సమీపంలో బొమ్మరిల్లు కట్టి కల్పవృక్షపు మృదువైన చిగురాకులనే పళ్ళెరాల బంతిలో కేసరాలు వంటి మధుర పదార్థాలను వడ్డించింది. మకరందాన్ని నెయ్యిగా, పుష్ప సముదాయాన్ని చెలికత్తెలకు ఆహారంగా అందించింది.

పద్మం వంటి హస్తాలుగల గిరికకు శంఖం వంటి మెడకు శంఖాలను భూషణాలుగా తల్లి కట్టినది. కాని ఆమె తండ్రి ఆ శంఖమాలలను తీసి వేసి రత్నాలు పొదిగిన హారాలను అలంకరింపజేసాడు. కుసుమ కోమలి అయిన గిరిక ఆ హారపు బరువును మోయలేదని తలచి శుక్తిమతి వాటిని తొలగించి సున్నితమైన ఎర్రకలువలతో కూడిన పుష్పాలంకారమును చేసినది

శుక్తిమతి తన కూతురికి సరస్వతీ కటాక్షులైన హంసలను పిలిపించి సాహిత్య సిరికి నేర్పించినది. తండ్రి కోలాహలుడు ఆమె సంగీత ప్రావీణ్యంలో మేటిగా తీర్చిదిద్దాడు. ఇలా గిరిక విద్యా, వినయ, సంపదలతో బాల్యంను గడిపినది.

.........................

4. గిరికా వసురాజుల ప్రణయాన్ని వర్ణించండి.

(లేదా)

గిరికా వసురాజుల ప్రణయ విశేషాలను తెలుపండి

జ). పర్వత కుమారుడు కోలాహలుడు, శుక్తిమతి నదిని రమించగా ఆమె గర్భవతియై వసు పదుడు అనే కుమారుడ్ని, గిరిక అనే కుమార్తెలను ప్రసవించినది. గిరిక అనన్య సామాన్య సౌందర్యవతియై, అపురూపంగా పెరిగినది.

ఒకనాడు వసురాజు తన సఖుడు మరియు మంత్రియైన నర్మసచివునితో కలిసి కోలాహల క్రీడా పర్వతమునకు ఆహ్లాద పర్యటనకు వెళ్ళాడు. అక్కడ అతనికి మృదు మధురమైన మంజుల నాదం వినిపించినది. ఆ గానం గురించి తెలుసుకోవడానికి వెళ్ళిన నర్మసచివుడు తిరిగి వచ్చి అక్కడ అందమైన కన్యారత్నం, చెలులతో కలిసి గానం చేస్తున్నదని తెలిపాడు.

వసురాజు కోరిక మేరకు నర్మసచివుడు మాయా సన్యాసి వేషం ధరించి ఆ అంగనల వద్దకు వెళ్ళి గిరిక జన్మవృత్తాంతమును తెలుసుకుని వచ్చి వసురాజుకు తెలియజేసినాడు. శుక్తిమతి నదీమ తల్లి, కోలాహల క్రీడా పర్వతము తన రాజ్య ఆధీనములోనే ఉన్నవి కనుక వారి కుమార్తె అయిన గిరిక కూడా తన ఆత్మచిత్తంగా భావించాడు.

గిరిక ముందు మాయాసన్యాసి వేషంలో ఉన్నటు వంటి నర్మసచివుడు కొంత సేపు ధ్యానంలో ఉన్నట్లుగా గిరిక ముందు, ఆమె చెలుల ముందు నటించాడు. తర్వాత ఆమెని ఉద్దేశించి "ఓ మంజువాణీ! మేము జ్ఞాన దృష్టితో పరిశీలించితిమి. ఈ గిరికా దేవిని వసురాజు పెండ్లి చేసుకోగలడని పలికినది.

ముల్లోకాలలో రూపసి గిరిక, వీరుడు వసురాజు. వీరిద్దరి జోడి బ్రహ్మ నిర్ణయమే. తావిచేత వన్నె కెక్కినట్లుగా వసురాజును చేపట్టి గిరిక అలరాల గలదని తెలిపాడు. కపట సన్యాసి మాటలకు గిరిక చెలికై మంజుశా, 'పర్వత శ్రేష్ఠుడైన కోలాహలుని చూచుటకు వసురాజు ఎప్పుడు వచ్చును. గిరికా దేవికి అతని దర్శక భాష్యం ఎప్పుడు కలుగుతుంది? అని ప్రశ్నిస్తుంది.

నిశ్చయముగా గిరికాదేవికి చేది దేశపు రాజైన వసురాజు నిర్ణయించగా వివాహ వేడుకులకు చూడుడు. ఇప్పుడే అతనిని రప్పింతును అని జపం చేసి, అన్ని దిక్కులకు జూచి 'మజ్జ్వా" అనెడి జనాకర్షక మంత్రాన్ని ఉచ్చరించాడు. మాయ ముని ఇచ్చిన సంకేతంతో 0౩౨వసురాజు గిరికకు పరిచయం చేసుకొనుటకు ఇదియే తగిన సమయం అని ఆలోచించి చివురాకుల తేగెలను తొలగించుకొని ముందుకు వచ్చి వారి ముందు నిలిచాడు.

లేత వయస్సులో ఉన్న వసురాజు. మన్మధుని, చంద్రుని, నలుని మించిన సౌందర్యంతో, బంగారు శరీర కాంతితో చిరునగవులతో కోరిట, కేయూర, ముత్యాల హారాలతో అలరారు చున్నాడు. అతని చూడగానే స్త్రీలందరూ వినయ, విస్మయాలతో లేచి నిలబడ్డారు.

మాయా సన్యాసి "తలంచిన పెండ్లి జరుగుగాక" అని ఆశీర్వదించాడు.

మనోహరుడైన ఆ వసురాజును చూచినంతనే గిరికాదేవి హృదయంలో అనురాగం అంకురించింది. ఆమె చూపులు వసురాజుపై సంతోషంగా సాగాయి. ఆమె వసురాజునుసమీపించినది వెనుకకు మళ్ళినది, మరల అతని వంక చూసినది. గిరికాదేవి సిగ్గుతో చూపును తిప్పుకుంటూ మరల మరల వసురాజును చూసినది. గిరికాదేవి, వసురాజును ఒకరినొకరుచూడగానే మన్మథుడు తన సాధనం చేత ఉద్దీపనం కలిగించి వెంటనే తాను వారి హృదయాలలో ప్రవేశించాడు. తన పూలబాణాలను వారిపై ప్రయోగించి వారిలో పరస్పరం ప్రేమ, మోహం, అనురాగం, అనురాగాతిశయాలను కలిగించాడు.

చెలికతె మంజువాణి వసురాజుతో "ఓ రాజా! నీ రాక మాకు యోగ్యమైన పండగ వంటిది. పున్నమి వెన్నెల వంటి సంతోషాన్ని, స్వచ్ఛమైన వర్షాకాలపు అందాన్ని అందిస్తోంది అత్యఖ్యాతమైన

మణులకు నిలయమైన శుక్తిమతీ నదికి, క్రీడా పర్వతమైన కోలాహలునకు జన్మించిన కుమార్తె ఈ గిరికాదేవి. నీకు తగిన కన్యారత్నం కాగలదు. ఈమె సంగీత, సాహిత్యములలో దిట్ట. మరాళగమన తుమ్మెదల వంటి చూపులతో నీ పట్ల అనురాగాన్ని కలిగి ఉంది. కోలాహలుడు స్వయంగా తన పుత్రికను నీకు వచ్చి బాంధవ్యమును నెరపగలడు అని పలికెను. ఈ విధముగా తొలి చూపులలోనే గిరికాదేవి, వసురాజుల మధ్య ప్రణయావేశము అంకురించి బలపడినది.

............................

9. వసురాజు విరహమును తెలుపుము.

జ) కోలాహల, శుక్తిమతీ నదుల పుత్రికా రత్నమైన గిరికాదేవిని చూచిన దగ్గర నుండివి చేదిరాజు వసురాజు ఆమెనే మనసులో తలపోయసాగాడు. గిరికాదేవిని అన్వేషిస్తూ ఆమె అడుగుల సవ్వడి కొరకు నిరీక్షించాడు. గిరికాదేవి చూపులు తుమ్మెదల వలె అతనికి తోచాయి. మధురమైన గిరిక మాటలు వినబడక అతడు తొట్రుపాటుతో తడబడసాగాడు.

వసురాజు లతకూనను, పద్మినిని, పూవు కొమ్మను, అరటిచెట్టును చూచి మదన తాపనశంచేత వాటిని గిరికగా భావించి భ్రాంతికి లోనయ్యాడు. గిరిక మీద ప్రేమతో ఆమె సంచరించిన సరోవర ప్రాంతం ఆరామం చూసాడు. ఆమె శృంగార మందిరంకు వెళ్ళాడు. అక్కడ ఆమె కనబడక పోవడంతో అతని ఓర్పుకు పరీక్ష పెట్టినట్లు అయ్యింది. గిరికా వైభవాన్ని, హృదయాంతరంగాన్ని తలపోసుకుంటూ సంపదలకు నిలయమైన తన పట్టణానికి వెళ్ళాడు. అనాసక్తితో ఉన్న వసురాజుకు పరిచారికలు జలకంబు వేళయని, భోజనానికి సిద్ధంగా పళ్ళెరాన్ని పెట్టి తినమని తెలియజేసారు చెలికత్తెలు ఎంతగా గుర్తుచేసినా వసురాజు మౌనంగా ఉన్నాడు. ఆయన మనస్సు చెలులు త్రిప్పు హారతి పళ్ళెంలాగా చలిస్తోంది. మనసు అనాసక్తితో ఉన్నా యథోచిత విధులు తప్పనిసరి కనుక ఆచరించాడు. భోజనానంతకు ఆచరించవలసిన తాంబూల చర్వణాదులను మాని మెల్లగా, నీరసంగా పూలపాన్పుపై శరీరాన్ని వాల్చాడు.

గిరికపై కోర్కెలు నిండి, ఆమెను గూర్చిన ఆలోచనే తప్ప ఇతర భావనలు లేవు. అనునిత్యం గిరిక అవయవాలను ధ్యానించుట తప్ప మరో ఆలోచన లేదు. వసురాజును ఆనంద పరిచే వస్తువులే

లేవు. గిరికాదేవి జన్మస్థలమైన శుక్తిమతీ నది యందు జన్మించిన ముత్యాలు, తామరపూలను మాత్రమే కానుకలుగా తీసుకుంటున్నాడు. అప్పుడే కోసి తెచ్చినవి గిరిక ముఖమును పోలినవి కావడంతో తామర పూలను, గిరిక నఖి సాదృశ్యాలు అయినందువల్ల ముత్యాలను స్వీకరిస్తున్నాడు.

ఇలా వసురాజు నిరంతరం గిరికాదేవి రూప లావణ్యాలను తలపోస్తూ, ప్రకృతిలోని ప్రతి అంశంలో ఆమె గుణగణాలను చూసుకుంటూ విరహవేదన అనుభవించసాగాడు నర్మ సచివుడు చెప్పే మాటలుగాని, పరిచారికలు చేసే సేవలు గాని అతని మనస్సును స్వాంతన పరచలేక పోయాయి.

.....................................

10 . రామరాజ భూషణుడు ప్రయోగించిన శ్లేష చమత్కారాలను తెలుపండి.

జ. రామరాజ భూషణ కవి రచించిన 'వసుచరిత్ర' ఒక ప్రబంధ కావ్యము. ఇందులో గిరికా, వసురాజుల కథ వర్ణన అతి సుందరంగా ఉంటుంది. పర్వత కుమారుడైన కోలాహలుడు శుక్తిమతి అనే నదిని ప్రేమించి, ఆమె అనుమతి లేకుండా రమిస్తాడు. చేది రాజు అయిన వసురాజు శుక్తిమతి బాధను తెలుసుకుని తన కాలిగోటితో కోలాహల పర్వతాన్ని ఎగురవేసి అతడిని తన క్రీడాపర్వతంగా మార్చుకుంటాడు. గర్భం ధరించిన శుక్తిమతి వసుపదుడు అనే పుత్రుడికి, గిరికాదేవి అనే పుత్రికకు జన్మనిస్తుంది. ఉద్యానవనానికి వెళ్ళిన వసురాజు గిరికను చూస్తాడు. వారిరువురు పరస్పరానురాగబద్ధులై విరహ వేదనను అనుభవిస్తారు. కోలాహలుడు స్వయంగా తన కుమార్తె గిరికను వసురాజుకు ఇచ్చి వివాహం చేస్తాడు. ఈ కావ్యంలో ప్రతివర్ణన కూడా అత్యంత సుందరంగా శ్లేష చమత్కారాలతో నిండి ఉంటుంది.

1. కోలాహలుని తన కొనగోటితో ఎగజిమ్మిన వసురాజును మెచ్చి ఇంద్రుడు పుష్పక విమానమును బహూకరిస్తాడు. "నలినీ బాంధవతేజ! యీశుభ విమానం బెక్కి వేడ్క వినిర్మల సన్మార్గ విహార హారివగుచు" ఓ వసురాజా! ఈ పుష్పక విమానము నళినీ బాంధవ తేజమగుట చేత సూర్యునివలె ప్రకాశించు నీకు తగినది. సన్మార్గ సంచారివి

కాగలవు అని చెప్పుటలో వసురాజు వ్యక్తిత్వాన్ని గుర్తించుట కనబడుతోంది. అలాగే అతడికి సన్మార్గంలో సంచరింపమనే సూచన కూడా ఉంది.

2. శుక్తిమతికి గర్భము తేటపడుట స్త్రీ పరాగమును, నదీపరముగను శ్లేష, అగస్త్యోదయ ప్రస్తావన చేత శరత్కాలము సూచింపబడినది. అనగా శుక్తిమతీ నదికి కోలాహల పర్వత సంయోగము చేత గర్భమేర్పడినప్పుడు శరత్కాలం వచ్చినందున ఆమెకు స్వచ్ఛమైన జలశోషణాలు సంభవించాయని అర్థం. జలశోషణమనగా గర్భధారణ చేత ఆమె శరీరంలో నీరింకిపోయిందని భావం. గర్భిణీ స్త్రీపరంగా, శరత్కాల పరంగా (నదికి) కవి శ్లేష చమత్కారాన్ని చేసాడు.

3.గిరిక రత్నములు తెచ్చి ఆటలో గెలుచుట. "భళీ! తల్లినిస్గెలిపించె సిరి. కల్మినంచు" శుక్తిమతినదిలో అనేక రత్నాలు ఉంటాయి. బాల్యంలో గిరిక చెలులతో కలిసి ఆటలాడుచూ ఉండేది. చెలులు విలువైన రత్నాన్ని ఆ నదిలో ఒకచోట దాచి దానిని కనుగొనమని గిరికను ప్రోత్సహించేవారు. గిరిక నదిలో ఎక్కడ చేయి పెట్టినను ఒక రత్నము లభించెడిది. ఆమె ఆ రత్నమును చూపించి ఆటలో గెలిచెడిది. గిరిక ఆటలో నైపుణ్యాన్ని చూపించకపోయినా ఆమెతల్లి శుక్తిమతి రత్నగర్భ కావడం చేత గిరిక అదృష్టవంతురాలు అంటూ చెలులచే కవి చమత్కరింపచేసాడు.

గిరికాదేవి, వసురాజు ఉద్యానవనంలో ఒకరికొకరు ఎదురుగా నిలబడినప్పుడు గిరికా వసు చరిత్ర

3. "మోహనగుణశక్తి నవ్వల రాయని నేర్పు పెంపుస్"

దేవి చూపులు వసురాజు సౌందర్యాన్ని వీక్షిస్తూండగా, వసురాజు ఆమెను చూచునప్పుడు గిరికాదేవి సిగ్గుపడి చూపును ప్రక్కకు త్రిప్పును. మన్మధోద్దీపనం చేత మరలా చూచును. గిరికలో సిగ్గు, మదన వికారం నమూనాలుగా చెప్పడం అనేది మన్మథుని నేర్పు, మన్మథుడు అనే పేరుకు బెస్తవాడుగా ఇక్కడ రెండు అర్థాలు చెప్పి శ్లేషాలంకారాన్ని కవి సాధించెను.

రామరాజ భూషణకవి వసురాజు ధీరత్వము, గిరికాదేవి ముగ్ధత్వము నర్మసచివుని మర్మత్వములో శ్లేషలు చొప్పించి చమత్కార పూరితముగా రచనను చేసినాడు.

............................

11. గిరిక బాల్య వృత్తాంతాన్ని విశదీకరించండి.

జ) గిరిక శుక్తిమతి, కోలాహల పర్వతాల పుత్రిక, "పార్వతిలాగా ఈ అమ్మాయి కీర్తిమంతురాలవుతుంది" అని చెప్పిన మునిపత్నులు ఆ అమ్మాయికి గిరిక అని పేరు పెట్టారు. శుక్తిమతి తన పిల్లలకు తన నీటితో స్నానం చేయించేది. నదిలో దొరికే తామర ఆకులను వస్త్రాలుగా చుట్టింది. కమలాలనే శంఖాలచేత మకరందమనే ఉగ్గులు తాగించింది. లేత అలలు మెల్లగా ఊగే కలువ పువ్వులనే ఉయ్యాలలో కూతురును, కొడుకును పడుకోబెట్టింది. తుమ్మెదల ఝుంకారమనే జోలపాట పాడించింది.

హంసలు గిరికకు నడకలు నేర్పించాయి. చిలుకలు పలుకులు నేర్పించాయి. తుమ్మెదలు పాటలు నేర్పితే, నెమళ్ళు నాట్యం నేర్పాయి. మునికన్యలు ఆమెను దీవించారు. వనదేవతలే ఆమెకు సైరంధ్రులయ్యారు. దాదులయ్యారు, చెలికత్తెలయ్యారు. గిరిక చెలికత్తెలతో ఆటలాడేది. ఇసుకలో దాచిన రత్నాన్ని గిరిక ఆడుతుంటే ఆమెకు రత్నం దొరకలేదు. ఆమె చెయ్యి చాపి ఇసుకతిన్నె కదిపితే అందులో ఆమెకు రత్నాలు దొరికాయి. అదిచూచి చెలికత్తెలు "సెబాసు! నీతల్లి తన వద్ద రత్నాలు ఉండడంతో నిన్ను గెలిపించింది" అంటూ ఆట కొనసాగించేవారు. గిరిక కల్పవృక్షపు పుప్పొడితో బొమ్మరిల్లు కట్టింది. కల్పవృక్షపు ఆకులను అరిటాకులుగాపేసి, భక్ష్యాలంటూ కేసరాలను, నేయి అంటూ మకరందాన్ని అన్నమంటూ పూలను వడ్డించింది. చెలికత్తెలు "ఇవన్నీ నిజంగా తినే పదార్థాలుగా మారిపోతే బాగుంటుంది కదా" అనుకున్నారు. అనుకున్నదే తడవుగా కేసరాలు భక్ష్యాలయ్యాయి. మకరందం తేనెగా మారింది. పూలు అన్నమయ్యాయి.

గిరిక మెడ శంఖంలాగా ఉండడంతో శుక్తిమతి ఆమె మెడలో శంఖాలతో చేసిన హారాన్ని వేసింది. కోలాహలుడు ఆ హారాన్ని తొలగించి రత్నాలహారం వేశాడు. అంత బరువు తన కూతురు మోయలేదని భావించిన శుక్తిమతి ఎర్ర కలువలను సొమ్ములుగా అలంకరించింది.

గిరికకు విద్య నేర్పడానికి శుక్తిమతి విద్వాంసులను పిలిపించింది. వారందరూ సరస్వతీదేవితో సమానమైన పండితులే. తనకు విద్యలు నేర్పిన పండితులకు శుక్తిమతి

గిరిక చేత అపారమైన సంపదలు ఇచ్చింది. కోలాహలుడు రత్నరాశులను ఇచ్చి కిన్నరులను పిలిపించాడు. వారు గిరికకు కిన్నర మీటడం, వీణ వాయించడం, గీత ప్రబంధాలు పాడడం. నేర్పించారు. అంతేగాక ఆయా విద్యలను ఇతరులకు నేర్పించేటంత పాండిత్యం కలుగజేశారు. ఆమె దీనితో సంగీతంలో ప్రవీణురాలయింది. కోలాహలుడు తన సంపద ప్రభావం చేత మణిమయమైన ఒక భవనాన్ని నిర్మించాడు. గిరిక ఆ భవనంలో వీణ

........................